# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

సోమవారం
19 జనవరి
2026


# నా రాజీనామా ఫలితమే చండూరులో అభివృద్ధి పనులు

**ఒక్క రాజీనామాతో ప్రభుత్వం మునుగోడు ప్రజల కాళ్ళ దగ్గరికి వచ్చింది**

**నాటి ప్రభుత్వం పదవి లో ఉండి కొట్లాడితే అభివృద్ధి కి నిధులు ఇవ్వలేదు**

**అభివృద్ధికే నా మొదటి ప్రాధాన్యత, నన్ను గెలిపించిన మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం ఎక్కడివరకైనా వెళ్తా**

**చండూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**





**మునుగోడు, జనవరి 18 (నినాదం):** మునుగోడు నియోజక వర్గం,చండూరు మున్సిపాలిటీలో 30 కోట్ల వ్యయంతో నిర్మించిన మెయిన్ రోడ్డు( సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు) అభివృద్ధి పనులతో పాటు సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన, మునుగోడు శాసనస భ్యులు, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న తరుణం వచ్చిందని ఆయన అన్నారు.నా రాజీనామా వల్లే అభివృద్ధి కి నిధులు వచ్చాయని అన్నారు. మునుగోడు ప్రజలు నాపై నమ్మకం తో నన్ను గెలిపించారు పదవి లో ఉండి కొట్లాడితే అభివృద్ధి కి నిధులు ఇవ్వలేదు కెసిఆర్ ప్రభుత్వం ,ఒక్క రాజీనామా తో ప్రభుత్వం మునుగోడు ప్రజల కాళ్ళ దగ్గరకి వచ్చింది.2018 ఎన్నికల్లో మొదటసారి నన్ను అసెంబ్లీకి పంపించారో, అప్పటి నుండి మునుగోడు ప్రజల అభివృద్ధి కోసం పాటు పడుతున్నాని మునుగోడు ప్రజలతో నాకు అవినాబావ సంబందం వుంటుందని గుర్తు చేశారు. చండూర్ చరిత్రలో నిలిచిపోయే రోడ్డు ఇదని ప్రాణం ఉన్నంతవరకు గుర్తుంది పోతుందని తెలిపారు. చండూరులో 100 పడకల అస్పుపత్రి కట్టిస్తామని, చండూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి ఇంకా చాలా చేయాల్సి వుందని అన్నారు.ఇంకా మూడు సంవత్సరాల కాలం వుందని, ఈ మూడు సంవత్సరాల కాలంలో, చండూరు పట్టణాన్ని నియోజకవర్గంలోనే ఒక పెద్ద పట్టణముగా తీర్చిదిద్దానని, హైదరాబాద్ తరహాలో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని మీకు మాట ఇస్తున్నానని అన్నారు.కాంట్రాక్టర్ బిల్లులు ఇచ్చేందుకు డబ్బులు లేవు,మునుగోడు బిల్లులు ఇచ్చి అభివృద్ధి కి సహకరించాలని ముఖ్యమంత్రి చెప్పాను,నాకు పదవి మీద వ్యామోహం లేదు, ఈ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తాను, ఇంకా మూడేళ్ళ సమయం వుంది మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. కార్యక్రమంలో చండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాధపాలెంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**ఖమ్మం, జనవరి 18(నినాదం ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం కేంద్రమైన గ్రామంలో అన్ని పార్టీ నాయకులు కలిసి ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నాయకులైన ముద్ర బోయిన వెంకటేష్, గుంటపల్లి రఘు, రాకేష్ లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు గుడిపూడి రామారావు, మద్దినేని వెంకటరమణ, తాత రఘురాం, మంద వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ నూతన కేంద్రను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నటసార్వభౌమ ఎన్టీఆర్ పేదల పక్షంలో నిలబడి అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. వారు చేసిన సేవలను యావత్ భారతదేశం కొనసాగించడం ఆయనకు నిజమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం గ్రామ సర్పంచ్ గాజుల కృష్ణారావు, నంద్యా, జగ్గయ్య,, బానోతు రామకోటి, మేక రాం నారాయణ తదితరులు ఉన్నారు.

# ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**నివాళులర్పించిన పార్టీ మండల అధ్యక్షుడు దోమల వెంకన్న యాదవ్ పార్టీ నాయకులు కార్యకర్తలు**



**మునుగోడు, జనవరి 18 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్, నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తల ఆధ్వర్యంలో, ఆదివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం, మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు, అనాధలకు పండ్ల మరియు బ్రెడ్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ, స్వర్గీయ నందమూరి తారక రామారావు 1983లో తెలుగుదేశం పార్టీ ని స్థాపించారని తెలిపారు. వారు ముఖ్యమంత్రి అయిన మరుక్షణం సమితీలను, తాలుకాలు తీసివేసి మండలాలను ఏర్పాటు చేశారని ఆ ఘనత ఎన్టీ రామారావు కే దక్కిందని తెలిపారు. అదేవిధంగా ఎన్టీఆర్ సినీ రంగం తో పాటు రాజకీయ చరిత్ర ను తిరగరాసిన మహానుభావుడని కొనియాడారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ముందుకు సాగిన ఏకైక నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని అన్నారు. వన్నె తగ్గని కీర్తి, జనం మరువలేని ఖ్యాతి స్వర్గీయ నందమూరి తారక రామారావుది అని తెలిపారు. తెలుగుజాతి ఆత్మగౌరవాణి ప్రపంచపు నాలుగు దిశల చాటు చెప్పిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు ది అని అన్నారు. రాబోయే జెడ్పిటిసి ఎంపీటీసీ స్థానాలలో తెలుగుదేశం పార్టీ పోటీచేసి, జెండా ఎగరవేస్తామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో, మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య, మర్రిగూడ మండల బీసీ సెల్ అధ్యక్షులు కాసర్ల అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాములు, దేవరకొండ సత్తయ్య, వీరమల్ల మల్లేష్, తెలుగుదేశం పార్టీ వార్డ్ మెంబర్ బద్రి గల గణేష్, టి.వెంకటేష్ ,కే రాములు ,నగేష్ , ఏర్పుల శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ జర్నలిస్ట్ పంతాటి రవీందర్

**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..**

**అధిష్టానం ఆదేశిస్తే కౌన్సిలర్ గా పోటీ చేస్తా రవీందర్ పటేల్**



**జమ్మికుంట, జనవరి 18 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డుకు చెందిన సీనియర్ పాత్రికేయుడు మున్నూరు కాపు నాయకులు పంతాటి రవీందర్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు సమక్షంలో సింగాపురంలోని వారి నివాసంలో పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు రవీందర్ తెలిపారు. రవీందర్ కు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన నియోజకవర్గ ఇన్చార్జి. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ, జర్నలిస్టుగా ఎంతో సుపరిచితుడైన పంతాటి రవీందర్ తోపాటు ఆయన కుమారుడు అరవింద్ పటేల్ కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని వారికి సూచించారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని నియోజకవర్గ ఇన్చార్జి ఆదేశాలతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అధిష్టానం ఆదేశాల మేరకు నడుచుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మొలుగూరి సదయ్య సాయిని రవి దేశిని కోటి పనగంటి మల్లయ్య మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

**కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యం**

**గుర్రం శ్రీను సర్పంచ్ కంటెస్టెంట్ అభ్యర్థి**



**మునుగోడు, జనవరి 18 (నినాదం):** మునుగోడు మండల పరిధిలోని రావి గూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ కంటెస్టెంట్ అభ్యర్థి గుర్రం శ్రీను ఆధ్వర్యంలో , ముగ్గురు వార్డు మెంబర్లు,10 కుటుంబాలు బి ఆర్ ఎస్ పార్టీ మునుగోడు మాజీ ఎమ్మెల్యే, మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో హైదరాబాదులోని వారి నివాసంలో బి ఆర్ఎస్ పార్టీలు చేరారు. వారికి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బి ఆర్ ఎస్ పార్టీని నన్ను నమ్ముకొని నా సమక్షంలో పార్టీలో చేరిన మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. రాబోయే రోజుల్లో మన పార్టీ అధికారంలోకి వస్తుందని కేసీఆరే మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారని, మునుగోడు నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవద్దు అని నిర్భయంగా ముందుకెళ్లాలని తెలిపారు. వచ్చే జెడ్పిటిసి, ఎంపీటీసీ ,మున్సిపల్ ఎన్నికలలో తప్పనిసరిగా బి ఆర్ ఎస్ జెండా ఎగరవేస్తున్నామని తెలిపారు. గుర్రం శ్రీను మాట్లాడుతూ, మునుగోడు అభివృద్ధి జరగాలంటే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తోనే సాధ్యమని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దానికి కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని మన మునుగోడు నియోజకవర్గానికి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే అవుతారని, మునుగోడు అభివృద్ధి కూడా ఆయనతోనే సాధ్యమవుతాదని అన్నారు.

# ఖానాపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళి



**కోదాడ,జనవరి18(నినాదం):** స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఖానాపురం లో ఎన్టీఆర్ సర్కిల్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ శాఖ అధ్య క్షులు, ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్ విగ్ర హానికి పూలమాలలు వేసి అంజలి ఘటిం చారు. ఈ కార్యక్రమానికి హాజరై గ్రామ సర్పంచ్ కంటు లాజర్ మాట్లాడు తూ.. తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని దశదిశలా చాటిన మహానాయకుడు ఎన్టీఆర్ అని, పేదల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం గ్రామానికి చెందిన ఎన్టీఆర్ వీరాభిమాని జొన్నలగడ్డ నాగేశ్వరరావు సతీమణి ఈశ్వరమ్మ, వారి కుమారులు రంగారావు నరేష్ లు గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నాన్న మృతి చెందిన వారి సోదరులు వీరయ్య, భద్రరావు సహకారంతో గ్రామంలో ప్రతి ఏటా వర్ధంతిని పురస్కరించుకొని అన్నదానం ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# స్వప్రయోజనాల కోసమే సస్పెండ్ నాటకం



**నల్లగొండ ప్రతినిధి జనవరి 18 (నినాదం ):** తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసమే మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నాయకులు పిల్లుట్ల బక్కయ్య, కట్టా వెంకటరెడ్డి, కోడూరు వెంకన్న, లు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో కర్ణం లింగయ్య నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో మాడ్గులపల్లిగ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనకు పోటీ చేసే అవకాశంకల్పించగా మంత్రి నిర్ణయానికి విరుద్ధంగా ప్రస్తుత సర్పంచ్ ఆరూరి నరేష్ నామినేషన్ వేయడం జరిగింద ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తాను పోటీ నుండి వైదొలికి అరూరి నరేష్ కుసంపూర్ణమద్దతుప్రకటించడమేకాకుండా వ్యక్తిగతంగా రూ .లక్ష రూపాయలు ఖర్చు చేసిగెలిపించడంజరిగిందన్నారు. ఓడ ఎక్కినంత సేపు ఓడ మల్లయ్య, ఓడ దిగాక బోడ మల్లయ్య అన్న చందంగా స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న గౌడ్ ల ప్రవర్తన ఉందని పిల్లుట్ల బక్కయ్య ఆరోపించారు. గతంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వకుండా ప్రత్యర్థి పార్టీకి మద్దతు తెలిపి ఓట్లు వేయించిన నాయకులపై ఎందుకు చర్య తీసుకోలేదో సమాధానం చెప్పాలనిఆయన

# ఎమ్మెల్యే చేసిన ఆరోపణలపై, భీమ్ భరత్ బహిరంగ సవాల్..

**మామూళ్ళు ఎప్పుడు ఎక్కడ ఇచ్చావో నిరూపించాలి..**

**లేదంటే చేవెళ్ల అంబేద్కర్ విగ్రహం ముందు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి.**

**అధిష్టానం మాటను గౌరవిస్తున్నా,,నీవు ఎన్ని దాడులు, అక్రమాలు చేసినా మౌనంగా ఉన్న.**

**నేను నీలాగా వ్యవహరిస్తే, నీవు చేవెళ్ళలో తిరగలేవ్..**

**నీ వ్యవహార శైలి మార్చుకో లేదంటే, ప్రతిఘటనలు ఎదురుకుంటవని హెచ్చరిక**



**చేవెళ్ళ జనవరి 18(నినాదం):** చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య మామూళ్ల ఆరోపణలపై చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ మీడియా సాక్షిగా బహిరంగ సవాల్ విసిరారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య సొంత గ్రామం చంచల్ పేట్ ఎమ్మెల్యే అనుచరులు ఫ్లెక్సీలను చింపేసి సర్పంచ్ ఉప సర్పంచ్ బేగారి రాజు పైన జరిగిన ఘటనపై చించల్ పేట గ్రామస్తులు ఎమ్మెల్యే కాలే యాదయ్య పై శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కి ఫిర్యాదు చేశారు.. ఎమ్మెల్యే కలే యాదయ్య స్పందిస్తూ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ తన సొంత గ్రామంలో జరిగిన ఘటనకు నాకు ఎలాంటి సంబంధం లేదని, దీని వెనక ఎవరు వున్నారో తెలుసు కావాలనే నా ఆ ఇమేజ్ను డామేజ్ చేస్తున్నారని, అంటూ, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామైనా భీమ్ భారత్ పేరు ప్రస్తావిస్తూ, భీమ్ భరత్ కు మా ఊళ్లో ఏంటి పని అని, గత పది సంవత్సరాలుగా నా దగ్గర మామూలు తీసుకుపోయాడని మీడియా సమావేశంలో ఆరోపించారు.

**ఎమ్మెల్యే మామూళ్ల ఆరోపణలపై ,,**
**చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమరత్ స్పందిస్తూ....**

ఆదివారం మొయినాబాద్ లొ మీడియా సమావేశం నిర్వహించి, బహిరంగ చర్చకు ఎమ్మెల్యే కాల యాదయ్య రావాలని సవాళ్లు విసిరారు..కాంగ్రెస్ పెద్దలు చెప్పిన మాటను గౌరవిస్తూ ఇప్పటివరకు కాలే యాదయ్య చేవెళ్లలో చేసిన అక్రమాలు, కాంగ్రెస్ కార్యకర్తలపై చేసిన దాడుల గురుంచి మాట్లాడకుండా ఉన్నానని అన్నారు..అటు ఇటు కానీ కాలే యాదయ్య నాకు గత పదేళ్లుగా మామూళ్లు తీసుకున్నాడని ఆరోపించగా, తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఖండించారు.“నిజంగా నీకు దమ్ము, ధైర్యం ఉంటే నేను మామూళ్లు తీసుకున్నానని చెబుతున్న ఆధారాలను బహిరంగంగా బయట పెట్టాలని ఎక్కడ, ఎప్పుడు, ఎంత ఇచ్చావో చెప్పాలని“ఖబర్దార్ కాలే యాదయ్యా నువ్వు ఎక్కడ రమ్మంటావో చెప్పు. నిరూపణకు నేను సిద్ధం, ఒకవేళ నిరూపించుకుంటే చేవెళ్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.. నీలాగా నేను దాడులకు పాల్పడితే, చేవెళ్లలో నీవు తిరగలేవని, ఇప్పటికైనా అన్ని వివాహార శైలిని మార్చుకోవాలని, ప్రతిఘటనలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు..

**ఈ వ్యవహారాన్ని అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తా..**

చేవెళ్ల నియోజకవర్గం నుంచి ప్రతిరోజు చాలామంది కాంగ్రెస్ కార్యకర్తల పై జరుగుతున్న దాడులు అక్రమాలు వేధింపులు, గురించి చెబుతుంటారని, కార్యకర్తల పైన జరుగుతున్న వేధింపులు దాడులను సహించేది లేదని,ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని, అధిష్టానం చర్యలు చర్యలు తీసుకుంటుందని అన్నారు. గతంలో తనకు సంబంధం లేని సంఘటనను ఆసరాగా చేసుకుని కాలే యాదయ్య తనపై పీడీ యాక్ట్ సహా అనేక కేసులు పెట్టించి తనను చంపేందుకు కుట్రలు చేశాడని భీం భరత్ సంచలన ఆరోపణలు చేశారు. ప్రజల దయ, ఆశీర్వాదాలతోనే తాను ప్రాణాలతో బయటపడ్డానని అన్నారు..

# కార్పొరేట్లకు సేవ చేస్తున్న మోడీ ప్రభుత్వ

**సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి**

**సిద్దిపేట జనవరి 18,(నినాదం):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేసిందని వాటిని రద్దు చేసే వరకు పోరాడాలని ప్రజలకు సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద మున్సిపల్ కార్మికులతో,గాంధీ చౌరస్తా లేబర్ అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మికులతో కర్షక పోరుబాట జీపు జాతాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ పెట్టుబడుదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు చేసిందని అన్నారు. కోడ్ల వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మార్చి వారి శ్రమను దోచుకొనేవిదంగా పారిశ్రామిక యజమానులకు అనుకూలంగా మార్పు చేయడం జరిగిందన్నారు. కార్మిక సంక్షేమ చర్యలు తొలగించడం జరిగిందని, 12 గంటల పని, మహిళలు రాత్రిపూట పని చేసే విధంగా చట్టాలు తయారు చేశారని అన్నారు. నూతన విద్యుత్ చట్టం వల్ల ప్రజలకు, రైతులకు ఇస్తున్న సబ్సిడీ లేకుండా విద్యుత్ సంస్థను ప్రైవేట్ పరం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు అమ్మడానికి పూనుకుంటుందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా జనవరి 19 జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె కార్మిక సంఘాలు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని కార్మికవర్గం రైతాంగం కలిసి రావాలని ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్,వ్యవసాయ కార్మిక సంఘశీ జిల్లా అధ్యక్షులు తాడూరి రవీందర్, కార్యదర్శి రాళ్లబండి శశిధర్, బత్తుల అభిషేక్ భాను గుర్రం నర్సిములు, వినోద,ఆస్కా నర్సిములు దబ్బేటా రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం
19 జనవరి
2026

# నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**మహేశ్వరం, జనవరి 18 ( నినాదం) :** ప్రజలతో మమేకమై అభివృద్ధి పనులకు శ్రీకారం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, మహిళలు, రైతులు, పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని అన్నారు. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా నిలబెడతామని తెలిపారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం జిల్లెల్ గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశంలో మంత్రి ఎమ్మెల్యే సబితా



ఇంద్రారెడ్డి కి మర్యాదపూర్వకంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ, పూల బొకే అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు నాయకులు, అభిమానులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కల్వకోలు గ్రామ అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, గ్రామాలలో మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కావలసిన నిధులను ఎలాగైనా సమకూర్చి మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రయత్నం చేస్తానని, అలాగే మీ ప్రాంత రోడ్డు గతలంలో ఎవ్వరు అడగక పోయిన రోడ్డు వైండింగ్ చేశారని ఆ రోడ్డును నాలుగు లైన్లు చేసి సెంట్రల్ లైటింగ్ వేయించాలని నా కోరిక దాన్ని కూడా అతి త్వరలో పూర్తి చేస్తానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి పర్వతాలు గౌడ్, మాజీ ఎంపీటీసీ అరడి వెంకటేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ బొజ్జం చంద్రయ్య యాదవ్, సీనియర్ నాయకులు తిరుమల జగన్, కొండని లక్ష్మణ్, పెంజర్ల గోవర్ధన్, ప్రతాప్ రెడ్డి, ఇన్నారెడ్డి, పి. ఆరోగ్య రెడ్డి, పి. రాజపు రెడ్డి, కొండని నరసింహ, సాయిని కృష్ణా రెడ్డి, ఆకుల కృష్ణా, మహమ్మద్ అఫీజ్.. వార్డు సభ్యులు గుర్రంపల్లి శిరీష మహేందర్ యాదవ్, బొజ్జం మల్లేష్ యాదవ్, పులిమామిడి జనార్ధన్ గౌడ్, బొజ్జం మంగ శ్రీనివాస్ యాదవ్, గూడెపు రాధా కుమార్, బొజ్జం శివకుమార్ యాదవ్, కొండని స్వాతి శేఖర్, తిరుమల యాదయ్య, యువకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్ల సభకు తరలివెళ్లిన శ్రేణులు..!



**పాలేరు జనవరి 18 (నినాదం) :** ఖమ్మం లో ఆదివారం జరిగిన సీపీఐ వందేళ్ల సభ కు నేలకొండపల్లి మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. కోలాటం, డప్పు వాయిదాలతో, నృత్యాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ నాయకులు వేషదారణలో యువత అగ్రభాగం న నిలిచారు. బాణా సంచాలు కాల్చి.ఎర్ర జెండా చేత పట్టుకుని నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు కర్నాటి భానుప్రసాద్, మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లేబోయిన ఉపేందర్, కాశబోయిన అయోధ్య. పోలంపల్లి నారాయణ, కృష్ణంరాజు, కుంచం బిక్షం, నళిని తదితరులు పాల్గొన్నారు.ఖ

## వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద పరికరాల పంపిణీ



**వ్యవసాయ అధికారి శంకర్ లాల్**

**చేవెళ్ల జనవరి 18(నినాదం):** వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీ పనిముట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చేవెళ్ల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ తెలిపారు. ఆదివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. చేవెళ్లలో ఎడిఏ కార్యాలయంలో రాయితీ పనిముట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని చేవెళ్ల డివిజన్ పరిధిలో చేవెళ్ల షాబాద్ శంకర్పల్లి, మొయినాబాద్ మండలాల కు సంబంధించి ఎంపిక చేసిన రైతు లకు పనిముట్లు పంపిణీ చేస్తారని తెలిపారు. కావున ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ అధికారి కోరారు.

## దమ్మపేటలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి



**దమ్మపేట, జనవరి 18(నినాదం):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బాలాజీ థియేటర్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మిఠాయిలు పంచినారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ వలీపాషా, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, నాయుడు వీరస్వామి, నాయుడు బాబురావు, నాయుడు సుబ్బారావు, బంధం శ్రీవాసరావు, బోగి సత్యం, కణితి లక్ష్మణరావు, వార్డు సభ్యులు రూపా రాంబాబు, పసుమర్తి రామభద్ర, ఉయ్యాల లక్ష్మీనారాయణ, భుక్య రాజు, శోభుల వెంకటేశ్వరరావు, షేక్ మౌలాలి, దయాకర్, సజ్జా రాంబాబు, చెర్ర ధర్మారావు, పానుగంటి మణికంఠ, డొక్కా ప్రకాశ్, పొదిలి కృష్ణ, రూపా నాగ రాజు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, పాల్గొన్నారు.

## బిల్లా నాయక్ తండాలో నల్లాల నీటి సమస్యకు పరిష్కారం

**కొత్త బోరు మోటర్ ప్రారంభించిన సర్పంచ్ మాలోత్ రామ్ లాల్**



నల్లబెల్లి, జనవరి 18 (నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల పరిధిలోని బిల్లా నాయక్ తండా గ్రామంలో నల్లాల నీటి సమస్యను పరిష్కరించే దిశగా కీలక ముందడుగు పడింది. గ్రామంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ మాలోత్ రామ్ లాల్ ఆధ్వర్యంలో నల్లాల బావిలో కొత్త బోరు మోటర్‌ను బిగించి ఆదివారం అధికారికంగా నల్లాల నీటి సరఫరాను ప్రారంభించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంతో గ్రామానికి నిరంతర నల్లాల నీటి సరఫరా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాలోత్ రామ్ లాల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రజల సహకారంతో మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మాలోత్ జోష్ణ, ధనరాజ్, మల్టీ వర్కర్స్ రాజేందర్‌తో పాటు గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

## రోహింగ్యాలను తరిమికొడదాం మన ధర్మాన్ని, ప్రాంతాన్ని రక్షించుకుందాం - శ్రీరాములు అందెల

**ధర్మ రక్షణ సభను విజయవంతం చేయండి**

**వివిధ కాలనీలో విస్తృతంగా పర్యటించి కాలనీ వాసులకు కరపత్రాలు అందజేసిన శ్రీరాములు అందెల**



**మహేశ్వరం జనవరి 18 ( నినాదం) :** బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా ముస్లింల అక్రమ చొరబాట్లతో తెలంగాణ రాష్ట్ర భద్రత, సామాజిక సమతుల్యత, స్థానికుల జీవన విధానం తీవ్ర ప్రమాదంలో పడిందని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. భాగ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సహకారంతో, గణేష్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన బాలాపూర్‌లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు బాలాపూర్‌లోని పలు కాలనీల్లో శ్రీరాములు విస్తృతంగా పర్యటించారు. జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ కార్యక్రమంలో భాగంగా బాలాజీ టౌన్షిప్, సిపిఎంఆర్ కాలనీ సహా పలు ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ, "హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని, ముఖ్యంగా బాలాపూర్ మండల పరిధిలో పెద్ద ఎత్తున అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశ్, రోహింగ్యాల కారణంగా శాంతిభద్రతలు దెబ్బతింటున్నాయని. నకిలీ ఆధార్, ఓటర్ కార్డులు, రేషన్ కార్డులతో వారు వ్యవస్థలో కలిసిపోతూ స్థానికుల హక్కులను హరిస్తున్నారు" అని తీవ్ర విమర్శలు చేశారు. హిందూ సమాజం తమ ధర్మాన్ని, సంస్కృతిని, దేశాన్ని కాపాడుకోవాలంటే ఇక మౌనంగా ఉండే పరిస్థితి లేదని అన్నారు.

ఈ నెల 24న నిర్వహించే ధర్మ రక్షణ సభకు అన్ని వర్గాల ప్రజలు, హిందూ సంఘాలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ నిరసనను శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ టౌన్షిప్ ఫేస్ 1, ఫేస్ 2, సిపిఎంఆర్ కాలనీ ఫేస్ 1, ఫేస్ 2, బాలాజీ హిల్స్ శుభోదయ కాలనీ అధ్యక్షులు, కాలనీవాసులు, హిందూ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని వెల్లడి**

**మైసిగండి మైసమ్మ ఆశీర్వాదంతో అభివృద్ధి**

**మహేశ్వరం, జనవరి 18 ( నినాదం) :** నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా మైసిగండి మైసమ్మ అమ్మవారిని కుటుంబ సభ్యులతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుంచి నియోజకవర్గ కేంద్రంతో పాటు పలు మండలాల్లో వేడుకల వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే నివాసం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన



వేడుకలను ప్రారంభించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పేదలకు అన్నదానం, ఫలహారం పంపిణీ చేసి మానవీయత చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, తనపై ప్రజలు చూపుతున్న ప్రేమాభిమానాలు తనకు మరింత బాధ్యతను పెంచుతున్నాయనిఅన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలబెట్టడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ లేకుండా పనిచేస్తానని, ప్రతి గ్రామం, ప్రతి వార్డులో అభివృద్ధి ఫలాలు కనిపించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా, మహిళలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వేడుకల్లో జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. డప్పుచప్పుళ్లు, నినాదాలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఆయన మాట్లాడుతూ అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవాలని చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యవర్గ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర సేవా సంఘం అధ్యక్షులు హన్మా నాయక్, అమనగల్ నాయకులు సర్పంచ్ కేశవులు, మైసిగండి సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్గౌడ్, యాటా నరసింహ, కార్యకర్తలు నాయకులు పెద్దలు అభిమానులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధికి సర్పంచ్ కృషి అభినందనీయం

**కన్నరావుపేటలో సర్పంచ్ పల్నాటి మూర్తికి ఘన సన్మానం.**

**నల్లబెల్లి, జనవరి 18 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని కన్నరావుపేట గ్రామ సర్పంచ్ పల్నాటి మూర్తిని నల్లబెల్లి ఎస్సై వి. గోవర్ధన్ ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణలో సర్పంచ్ పల్నాటి మూర్తి చేసిన సేవలు ప్రశంసనీయమని ఈ సందర్భంగా ఎస్సై పేర్కొన్నారు. గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడంలో సర్పంచ్ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. పోలీసు శాఖతో సమన్వయంతో పనిచేస్తూ గ్రామంలో చట్టసువ్యవస్థలను పటిష్టంగా నిలబెట్టడంలో సర్పంచ్ చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధి కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్నాటి మూర్తి మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల మద్దతుతోనే అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసు శాఖ అందిస్తున్న సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండ రవి, మామిడి చెట్టు రవి, బాలరాజ్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని సర్పంచ్‌ను అభినందించారు.



## పట్టణ కేంద్ర వార్డులకు 10 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

**గిరిజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ వేదికగా డిమాండ్**

**మహేశ్వరం జనవరి 18 (నినాదం) :** పట్టణ ప్రాంతాల్లో గిరిజనులకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాలంటూ తెలంగాణ గిరిజన సంఘం గళమెత్తింది. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని వార్డులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాల్సిందేనని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మనాయక్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం పరిధిలోని మీర్ పేట్ చందన చెరువు కట్టపై ఉన్న కామ్రేడ్ తాను నాయక్ విగ్రహం వద్ద ఆదివారం తెలంగాణ గిరిజన సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మ నాయక్ తో పాటు సబ్ రిజిస్టరర్ పూర్యానాయక్, ప్రొఫెసర్ శంకర్ నాయక్, ఎంఈఓ కస్నా నాయక్ క్యాలెండర్ ను ఆవిష్కరిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 33 గిరిజన తెగలు ఉన్నప్పటికీ ఇప్పటికీ అనేక తెగలకు రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో గిరిజనులు పెద్ద సంఖ్యలో పట్టణాలకు వలస వచ్చి కూలీ పనులు, ఆటో డ్రైవింగ్, అడ్డా కూలీలుగా పనిచేస్తూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. పట్టణాల అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నప్పటికీ పాలనలో మాత్రం వారికి చోటు దక్కడం లేదని విమర్శించారు. ఇప్పటికే గిరిజనులు విద్య, ఉపాధి, సామాజిక రంగాల్లో వెనుకబడి ఉన్నారని, అలాంటి పరిస్థితుల్లో రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తేనే వారి మనుగడ కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. 1952లో హైదరాబాద్ కార్పొరేషన్ లో 50 డివిజన్లు ఉన్నప్పుడు మూడు డివిజన్లను గిరిజనులకు కేటాయించిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం డివిజన్ల సంఖ్య 100, 150, 300కు పెరిగినా గిరిజనులకు సరైన ప్రాతినిధ్యం లేకుండా చేయడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. జీహెచ్ఎంసీ చుట్టుపక్కల ఉన్న మున్సిపాలిటీల్లోనూ గిరిజనులకు వార్డు సభ్యులుగా అవకాశం దక్కడం లేదని పేర్కొన్నారు. గిరిజనుల జనాభాను శాస్త్రీయంగా పరిగణలోకి తీసుకుని పట్టణ కేంద్రాల్లో కనీసం 10 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మాజీ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్, హాము నాయక్, బి బి డబ్ల్యు ఏ మాజీ అధ్యక్షులు వద్యా వత్ రాజేష్ నాయక్, శంకర్ నాయక్, గోపి నాయక్, ఆర్. పాండు నాయక్, ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. రఘు, రామావత్ బన్సీలాల్ నాయక్ , బిబి డబ్ల్యుఏ మాజీ అధ్యక్షులు శంకర్ నాయక్, వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు కోర్ర మోతిలాల్ నాయక్, బిబిడబ్ల్యుఏ, జనరల్ సెక్రెటరీ జెమ్లా నాయక్, బహుగుణ, వెంకట్ రామ్, రామావత్ బోన నాయక్, రవి రాథోడ్, ఉదావత్ గోవర్ధన్ నాయక్, కిషన్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవా సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్, తదితర గిరిజన సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి జమ్మికుంట విద్యార్థిని తాడిశెట్టి సంజన ఎంపిక..


**అభినందించిన పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్.**

**జమ్మికుంట జనవరి 18 (నినాదం) :** పెన్ పేపర్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో జమ్మికుంట పట్టణంలోని కాకతీయ ఈ టెక్నో స్కూల్ కు చెందిన విద్యార్థిని తాడిశెట్టి సంజన రాష్ట్రస్థాయి కి ఎంపికయ్యింది. కాకతీయ ఈ టెక్నో స్కూల్లో పదో తరగతి చదువుతున్న సంజన ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎల్తా పెన్ పేపర్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో ఆ జిల్లాస్థాయి తృతీయ సాధించింది. ఈనెల 25 న అనురాగ్ యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి పోటీకి ఎంపిక అయినట్లు కాకతీయ స్కూల్ ప్రిన్సిపాల్, మండల విద్యాధికారి ని శ్రీమతి హేమలత, తెలిపినారు. ఈ సందర్భంగా విద్యార్థిని సంజన ను జమ్మికుంట పట్టణ సే రామకృష్ణ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి సురేఖ, శ్రీమతి జ్యోతి ప్రభ, విద్యాసాగర్, రఘు, మల్లికార్జున్, శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.



## వేంకటేశ్వర స్వామి దయ వల్ల ప్రజలంతా సుభిక్షంగా వుండాలి

**దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



**సిద్దిపేట దుబ్బాక (నినాదం):** తొగుట మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో మాఘ మాసం సందర్భంగా జరుగుతున్న గుట్టకింద శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం లో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సతీసమేతంగా స్వామి వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి వారి దయతో ప్రజలంతా పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి,మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్,గ్రామ పార్టీ అధ్యక్షులు వోలపు నారాయణ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగుల సాయి ముదిరాజ్,సీనియర్ నాయకులు చిలివేరి రాంరెడ్డి,పంది రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బెజ్జనబోయిన రాములు,ఆత్మ కమిటీ డైరెక్టర్లు మిద్దె సంతోష్,బెజ్జనబోయిన ప్రవీణ్,వార్డ్ సభ్యులు కల్లెపు భాను చందర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొయ్యడి స్వామిచరణ్,నాయకులు పంది నర్సింలు, జంగపల్లి ఆంజనేయులు,ప్రశాంత్, రాజు,మురళి,నాగ, రామ్ చరణ్,స్వామి, కనకయ్య, రవీందర్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం, తెలంగాణ
19 జనవరి 2026

## వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, జనవరి 18(నినాదం):** మండల పరిధిలోని గోపాలపురం, గుర్వాయిగూడెం, జమేదార్ బంజర్ గ్రామాలలో యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ ను అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆదివారం ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని కాసేపు వాలీబాల్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు అనేవి మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, ప్రతీ ఒక్కరూ క్రీడల్లో రాణించాలని అధికారం ఉన్నా లేకున్నా క్రీడల విషయంలో యువతకు ఎప్పుడూ తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మాజీ కొయ్యల అచ్యుత్ రావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దమ్మపేట మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, మన్నెం అప్పారావు, పాశం ప్రసాద్, యార్లగడ్డ శ్రీను, ఏసు, నవీన్, పానుగంటి గణేష్ పాల్గొన్నారు.

## పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి



**పాలేరు, జనవరి 18( నినాదం):** నేలకొండపల్లి మండల పదాధికారుల సమావేశం బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు. మండల ప్రభారి జ్వాలా నరసింహరావు హాజరు అయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్న మండలం నేలకొండపల్లి అని సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ నిర్మాణం కోసం మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ నాయకత్వాన రానున్న రోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో పార్టీ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్త తీసుకెళ్లాలని. పిలుపునిచ్చారు అవగాహన లేకుండా కొన్ని రాజకీయ పార్టీలు ఉపాధి హామీ పథకంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని. ప్రతి కార్యకర్త దానిని తిప్పి కొట్టాలని సూచించారు. తెలంగాణలో రానున్న రోజుల్లో డబల్ ఇంజన్ సర్కార్ రానున్నదని అన్నారు. అంతేకాకుండా యువకులు పెద్ద ఎత్తున నేలకొండపల్లి మండలంలో బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. స్థానిక జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబో యిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల నాయకులు గేల్లా చక్రపాణి సయ్యద్ మోహినుద్దీన్, జేల్లా,సురేష్ ,కందరబోయిన వెంకటరమణ, కొండ హర్షవర్ధన్ ,బానోత్ శ్రీనివాసరావు జోగుపర్తి నారాయణరావు, కొదమగుండ్ల స్వామిదాస్, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, మూడు రమేష్, పిట్టల సూరిబాబు, దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతికి నివాళులు..



**పాలేరు, జనవరి 18( నినాదం):** కూసుమంచి మండల కేంద్రంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా మండల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం మండల నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ రంగంలో రాజకీయ రంగంలో తెలుగు వారి ఆత్మగౌరవాన్ని సత్తాని దేశానికి చాటి చెప్పడంలో పెద్ద ఎత్తున కృషి చేసారని కొనియాడారు తదునంతరం పేదలకు పులిహోర పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో మదనపల్లి కోటేశ్వరరావు, ఇంటూరి నాగరాజు తాలూరి భాస్కరావు యల్లయ్య రామనాథం కిట్టయ్య గోపె వెంకన్న యడవల్లి వీరన్న వెంకటేశ్వర్లు ఉదయ్ శీలం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పిఈటిప సంఘ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**నిర్మల్ ప్రతినిధి,జనవరి18.(నినాదం):** నిర్మల్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం (గ్రాజుూూ) వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రాజుూూ సంఘ అధ్యక్షులు గుగ్లవత్ అంబాజీ, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి ముదిరాజ్, బీజేపీ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, జిల్లా దీజీవీ అధ్యక్షులు ఒడిసెల అర్జున్, పట్టణ నాయకులు కమల్ నయన్, శ్రీరామోజు నరేష్, జుట్టు దినేష్, గంజి రాజు, పాతర్ల గణేష్మ దిరాజ్, రాజేష్, విఠల్, ఈర్ల విజయ్, దీక్షిత్ రెడ్డి, ఉదయ్, తో పాటు, గ్రాజుూూ సంఘ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా ఘనంగా అన్నదానం, ప్రత్యేక పూజలు

**మహేశ్వరం, జనవరి 18 (నినాదం) :** ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజా గౌలిపుర బతుకమ్మ బావి వద్ద శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో పరమశివునికి ప్రత్యేక పూజలు రుద్రాభిషేకం, మౌని అమావాస్య సందర్భంగా ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. మౌని అమావాస్యకు విశేష ప్రాధాన్యం ఉండటంతో కుటుంబ సమేతంగా భక్తులు దర్శనాలు చేసుకున్నారు. ఆలయ ప్రాంగణాల్లో అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, హెూమాలు నిర్వహించారు. అనంతరం పేదలు, నిరుపేదలకు ఛత్రినాక పాత పోలీస్ స్టేషన్ వద్ద తీర్థప్రసాదాలు అన్నదానం చేసి మానవీయతను చాటుకున్నారు. ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజా గౌలిపుర అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య గుప్త మాట్లాడుతూ, అమావాస్య రోజున అన్నదానం చేయడం వల్ల ఆధ్యాత్మిక శాంతితో పాటు పుణ్యం కలుగుతుందని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాగునీరు, నీడ ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణతో పాటు స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించారు. వాలంటీర్లు నిరంతరం సేవలు అందించారు. అన్నదాన కార్యక్రమంలో వృద్ధులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు భోజనం వడ్డించడంలో యువకులు ముందుండి సేవా భావాన్ని చాటుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలు, మంత్రోచ్ఛారణలతో ఆధ్యాత్మిక



వాతావరణాన్ని సంతరించుకుంది. అమావాస్య అన్నదానం, పూజలు భక్తుల్లో భక్తి భావాన్ని మరింత బలపరిచాయని, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని పలువురు ఆకాంక్ష వ్యక్తం చేశారు. పితృదేవతలకు శివునికి చాలా ప్రతి కరమైన రోజు ఇలాంటి పుణ్యకార్యం గత 70 నెలలుగా దాతలు సహకారంతో నిర్విరికంగా నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిపి శ్రీధర మల్లికార్జున్ గుప్త, మాజీ అధ్యక్షులు ఇరుకుల నరసింహులు, ప్రధాన కార్యదర్శి గుబ్బ శ్రీనివాస్ గుప్త, అడ్మిన్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల బిక్షపతి గుప్త, గ్రీటింగ్ కమిటీ చైర్మన్ బేజగం చంద్రమోహన్, రేణికింది దామోదర్ గుప్త, మిర్యాల రాజశేఖర్ గుప్త, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ది హిందూ పత్రిక వ్యవస్థాపకులు సుబ్రహ్మణ్య అయ్యర్

## జనవరి 19 సుబ్రహ్మణ్య అయ్యర్ జయంతి

**భారతదేశములో ఒక విశిష్ట స్థానం కలిగి, దక్షిణ భారత దేశములో ఎక్కువ ప్రచురణ కలిగిన పత్రికగా, ప్రాచుర్యంలో ఉన్న ది హిందూ (ఏష్టవ ఎఱఅఎబ) ఆంగ్ల దినపత్రికను 140 సంవత్సరాలు కిందట ప్రధానంగా తిరువయ్యారుకు చెందిన 23 ఏళ్ళ జి. సుబ్రమణ్య అయ్యర్... ఆయన స్నేహితుడు, పచ్చయ్యప్ప కళాశాలలో ఆయన సహోద్యోగి, చెంగల్పట్టుకు చెందిన 21 ఏళ్ళ ఎం. వీరరాఘవా చారియర్ – నలుగురు న్యాయ శాస్త్ర విద్యార్థులు టి.టి.రంగాచారియర్, పి.వి. రంగాచారియర్, డి.కేశవ రావు పంత్, న్యాపతి సుబ్బారావు పంతులుతో కలిసి ట్రిప్లికేన్ సాహితీ సంఘం పేరుతో స్థాపించారు.**



సుబ్రహ్మణ్య అయ్యర్ సుప్రసిద్ధ పాత్రికేయుడు, సంఘ సంస్కర్త, స్వతంత్ర సమర యోధుడు. ఆయన సుప్రసిద్ధ భారతీయ ఆంగ్ల దినపత్రిక ది హిందూ పత్రికను 20 సెప్టెంబరు 1878న స్థాపించారు. అది మొదలు 1878 లో వారపత్రికగా, 1889 లో దిన పత్రికగా మారింది. అయన
ది హిందూ పత్రికకు 20 సెప్టెంబరు 1878 నుంచి అక్టోబర్ 1898 వరకూ అధినేతగానూ, సంపాదకునిగానూ, మేనేజింగ్ డైరెక్టర్ గానూ వ్యవహరించారు. ఆనాటి మద్రాసు ప్రెసిడెన్సీ, తంజావూరు జిల్లాలో తిరువదిలో సుబ్రహ్మణ్య అయ్యర్ జనవరి 19, 1855న జన్మించారు.

మద్రాసు ఉన్నత న్యాయస్థానపు బెంచ్ కు సర్. టి.ముత్తుస్వామి అయ్యర్ ను నియమించాలన్న విషయంపై తమ మద్దతును వినిపించేందుకు సుబ్రహ్మణ్య అయ్యర్ ఎం. వీరరాఘవాచార్యర్, టి.టి.రాఘవాచార్యర్, పి.వి.రంగాచార్యర్, డి. కేశవరావు పంత్, ఎన్. సుబ్బారావు పంతులు వంటివారితో కలిసి 20 సెప్టెంబర్ 1878లో ది హిందూ స్థాపించారు. మొదట్లో వారపత్రికగా ది హిందూ ప్రారంభమైంది, తర్వాత మూడు వారాలకు ఓసారి వెలువడే పత్రికగా మారి చివరకు దినపత్రికగా స్థిరపడింది.

సుబ్రహ్మణ్య అయ్యర్ అనేక స్టింగ్ ఆపరేషన్లతో తీక్షణమైన, సునిశితమైన వ్యాసాలు రాశారు. భారత స్వాతంత్ర్య ఆశయాన్ని క్రియాశీలంగా సమర్థించి, బ్రిటీష్ సామ్రాజ్యవాదంపై నిరసన వ్యక్తం చేసేందుకు పత్రికను ఉపయోగించారు. 1897లో బాలగంగాధర తిలక్ ను బ్రిటీష్ అధికారులు నిర్బంధించి, జైలు పాలు చేసినప్పుడు ది హిందూ, అరెస్టును తీవ్రంగా ఖండించింది. 1883 డిసెంబర్ 3న పత్రిక 100 మౌంట్ రోడ్డుకు మారి, తన స్వంత ప్రెస్ అయిన ది నేషనల్ ప్రెస్ ను స్థాపించింది. ది హిందూ 12 డిసెంబర్ 1885లో భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పాటైనప్పుడు ఆ పరిణామాన్ని ఆహ్వానిస్తూ సంపాదకీయంలో రాశారు. అయన సంప్రదాయ వాదానికి, మూఢ విశ్వాసాలకు పూర్తి వ్యతిరేకి, సంస్కరణల ప్రోత్సాహానికి ఆయన తన పత్రికను వినియోగించు కున్నారు. సుబ్రహ్మణ్య అయ్యర్ వ్యాసాలు పత్రికను ఎన్నో పరువునష్టం దావాల్లోకి నెట్టాయి, కేసులపై పోరాటం సుబ్రహ్మణ్య అయ్యర్ ఆర్థిక స్థితిని దారుణంగా దిగజార్చింది. 1898లో సుబ్రహ్మణ్య అయ్యర్ ప్రధాన సంపాదకుడి పదవిని వీరరాఘవాచార్యర్ కు అప్పగించారు. 1905లో వార్తాపత్రికను సుసంపన్నుడైన బారిస్టరు కస్తూరి రంగ అయ్యంగార్ కొనేశారు.

సుబ్రహ్మణ్య అయ్యర్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాలుపంచు కున్నారు. 12 డిసెంబర్ 1885లో తేజ్ పాల్ సంస్కృత కళాశాల వద్ద నిర్వహించిన, భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పాటుకు కారణమైన బొంబాయి కాన్ఫరెన్సులో పాల్గొన్న 72 మంది ప్రతినిధుల్లో ఆయన కూడా ఒకరు. భారత జాతీయ కాంగ్రెస్ రెండవ సమావేశాల్లో ప్రభుత్వ సర్వీసుల్లో భారతీయుల ప్రాతినిధ్యం గురించి నివేదించే కమిటీలో సుబ్రహ్మణ్య అయ్యర్ సభ్యునిగా ఎంపికయ్యారు. 1887 మద్రాసు సమావేశాల్లో అయన భారత జాతీయ కాంగ్రెస్ రాజ్యాంగాన్ని తయారుచేసే కమిటీలో సభ్యునిగా నియమితులయ్యారు. 1894 మద్రాసు సమావేశాల్లో లండన్ లో భారత రాజ్య కార్యదర్శి ఎదుట భారత జాతీయవాదుల వాదన వినిపించే ప్రతినిధి బృందంలో ఒకరిగా ఎంపికయ్యారు. ఫిరోజ్ షా మెహతా సూచనల ప్రకారం దక్షిణాఫ్రికాలో భారతీయుల స్థితిగతులను భారత దేశంలో వివరించేందుకు చేసిన పర్యటనలో భాగంగా పచ్చయ్యప్ప హాలులో ప్రసంగించినప్పుడు గాంధీని ఆయన కలిశారు. ఈ విషయాన్ని గాంధీ తన ఆత్మకథలో ప్రస్తావించారు. 1906లో ఆయన భారత జాతీయ కాంగ్రెస్ లక్ష్యాలను ప్రచారం చేసే స్టాండింగ్ కమిటీలో సభ్యునిగా ఎంపికయ్యారు. 1898లో సుబ్రహ్మణ్య అయ్యర్ ది హిందూతో తనకున్న సంబంధాలను విరమించుకుని, 1882లో తాను ప్రారంభించిన తమిళ వార్తాపత్రిక "స్వదేశ మిత్రనుపై దృష్టిపెట్టారు. 1898లో ది హిందూను విడిచిపెట్టినప్పుడు స్వదేశమిత్రన్ ను మూడువారాలకు ఓసారి వెలువరించగా, 1899లో తొలి తమిళ దినపత్రికగా అభివృద్ధి చేశారు.
సుబ్రహ్మణ్య భారతి... సంపాదకుడి శైలిని వర్ణిస్తూ – "సుబ్రహ్మణ్య అయ్యర్ కలం బాగా ఘాటైన సన్న పచ్చి మిరప కాయల ముద్దలో ముంచినట్టు ఉంటుందని" అన్నారు. ఆ శైలి ఆయనను సమస్యల్లోకి నెట్టి 1908లో బ్రిటీషర్లు అరెస్టు చేసేదాకా తెచ్చింది. జైలులోని స్థితిగతులు, వేధింపులతో క్రమంగా ఆయన ఆరోగ్యం పాడైంది. తర్వాతి కాలంలో సుబ్రహ్మణ్య అయ్యర్ కు కుష్టు వ్యాధి సోకగా, 18 ఏప్రిల్ 1916న మరణించారు.

– రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్,
ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్...
9440595494

# విపత్తులలో ఎన్‌డిఆర్‌ఎఫ్ అసమాన సేవలు

## జనవరి 19...నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ రైజింగ్ డే

భారత దేశం ప్రకృతి వైపరీత్యాలకు, మానవ నిర్మిత విపత్తులకు ఎదుర్కొనే విషయంలో ముందంజలో ఉంది. ఈ విపత్తుల ప్రభావం ప్రజల జీవన విధానంపై తీవ్రంగా పడుతోంది. ఈ నేపథ్యంలో, విపత్తులను సమర్థవంతంగా నిర్వహించడం, ప్రజల ప్రాణాలు మరియు ఆస్తులను రక్షించడం కోసం నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం) అనే ప్రత్యేక బలాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం జనవరి 19న NDRF రైజింగ్ డే జరుపు కుంటారు. ఇది 2006లో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం స్థాపనకు గుర్తుగా నిర్వహించ బడుతుంది.

**నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్**

అనేది విపత్తు నిర్వహణ కోసం ప్రత్యేకంగా శిక్షణ పొందిన బలం. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ యాక్ట్, 2005 ప్రకారం 2006లో ఇది ఏర్పాటు చేయ బడింది. చీణ=ఖీ భారతదేశ హెూం మంత్రిత్వ శాఖ ఆధీనంలో పనిచేస్తూ విపత్తుల సమయంలో తక్షణ సహాయ కార్యక్ర మాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

**జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం**

లక్ష్యాలలో ప్రధానంగా ...ప్రాణ నష్టం తగ్గించడం, ప్రకృతి, మానవ నిర్మిత విపత్తుల సమయంలో అత్యవసర సేవలందించడం, ఆస్తి నష్టం తగ్గించడం, ప్రజల ఆస్తులను, ఇతర ప్రాథమిక వనరులను రక్షించడం, ప్రజల అవగాహన పెంపు, విపత్తుల సమయంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ అందించడం, పునరావాసం, విపత్తుల తరువాత పునరావాస కార్యక్రమాలను వేగవంతం చేయడం, అంతర్జాతీయ సహకారం, అవసరమైతే ఇతర దేశాల సహాయక కార్యక్రమాల్లో పాల్గొనడం.

**నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్**

2006లో 8 బెటాలియన్లతో ప్రారంభించ బడింది. ప్రస్తుతం, 12




బెటాలియన్లు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయ బడ్డాయి. ప్రతి బెటాలియన్ పారామిలటరీ దళాల నుండి తీసుకోబడిన సిబ్బందితో పని చేస్తుంది. విపత్తులను సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక శిక్షణ, అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నాయి.

గతంలో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ అందించిన సేవలు...ఉత్తరాఖండ్ వరదలు (2013): కేదార్‌నాథ్‌లో భారీ వరదల సమయంలో వేలాది ప్రజలను రక్షించి, సురక్షిత ప్రదేశాలకు తరలించారు. కేరళ వరదలు (2018): 50 సంవత్సరాలుగా ఎరుగని భారీ వరదల సమయంలో సహాయక చర్యల్లో కీలక పాత్ర పోషించారు. ఒడిశా తుఫాన్లు: ఫణి, యాస్ వంటి తుఫాన్ల ప్రభావాన్ని తగ్గించేందుకు ముందు జాగ్రత్త చర్యలు మరియు రక్షణ కార్యక్రమాలను చేపట్టారు. కోవిడ్-19 మహమ్మారి (2020-21): విపత్తు నిర్వహణ మాత్రమే కాకుండా, ప్రజల ఆరోగ్య రక్షణలోనూ కీలకంగా వ్యవహరించారు. అంతర్జాతీయంగా...నేపాల్ భూకంపం (2015): నేపాల్ దేశంలో భారీ భూకంపం సమయంలో రెస్క్యూ ఆపరేషన్లలో పాల్గొని ప్రపంచ స్థాయిలో ప్రశంసలు పొందారు. మాలదీవులు, శ్రీలంక: వివిధ విపత్తుల సమయంలో తక్షణ సహాయం అందించారు.

**నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ లో...**

రసాయన (జష్టవఎఱఅఝశ్రీ), జీవ విజ్ఞాన (దీఱశ్రీశ్రీశీస్త్రఱఝశ్రీ), రేడియాలజీ (=ఖుaఅశీశ్రీశీస్త్రఱఝశ్రీ), అణు (చీబఎశ్రీఝతీ) ప్రమాదాలకు స్పందించేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన బృందాలున్నాయి. అధునాతన రక్షణ సామాగ్రి, కమ్యూనికేషన్ వ్యవస్థలు, డ్రోన్లు వంటి సాంకేతిక పరికరాలు ఉన్నాయి. ప్రజలతో సమన్వయం చేయడం, వివిధ పరిస్థితులకు అనుగుణంగా స్పందించడం వంటి రంగాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన వారున్నారు.

నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ రైజింగ్ డే ప్రత్యేకంగా ఈ బలగాల చేసిన సేవలను గుర్తించడానికి, భవిష్యత్‌లో విపత్తుల నిర్వహణకు మరింత సమర్థ వంతంగా నిర్వహించ బడేందుకు స్ఫూర్తినిస్తుంది. తన విజయాలను మరియు భవిష్యత్ లక్ష్యాలను ప్రజలతో పంచుకుంటుంది. విపత్తు నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడతాయి. ఈ రంగంలో పనిచేసే సిబ్బంది ధైర్యం, నిబద్ధతను గుర్తించి సత్కరిస్తారు.

**నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్**

భారతదేశ విపత్తు నిర్వహణ వ్యవస్థలో కీలకమైన భాగంగా నిలిచింది. ప్రతి విపత్తులోనూ సమర్థవంతంగా స్పందించడం, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడం ద్వారా ఈ సంస్థ విశేష గౌరవాన్ని సంపాదించింది. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్..రైజింగ్ డే గత విజయాలను స్మరించేందుకు మాత్రమే కాదు, భవిష్యత్‌లో మరింతగా సేవలందించేందుకు ప్రేరణను కలిగించే రోజు.

– రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

